ఇంద్రవెల్లి : కెస్లాపూర్‌లో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

బోథ్ : కౌట(బీ)లో..

ఇచ్చోడ(సిరికొండ) : సిరికొండలో మాట్లాడుతున్న కేజీబీవీ ప్రత్యేకాధికారి సంధ్యారాణి

జైనథ్ : మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు సత్యవాన్ చిట్టే

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- ఉచితంగా దుస్తులు, మధ్యాహ్న భోజనం, పుస్తకాలు
- బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి
- ఊరూరా 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట'
- అధికారులు, ఉపాధ్యాయుల అవగాహన ర్యాలీలు

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతున్నదని, బడీడు పిల్లలు చేర్పించాలని విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సూచించారు. ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని చోట్లా విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు ర్యాలీలు తీశారు. బడీడు పిల్లలు బడిలోనే ఉండాలనే నినాదంతో అవగాహన కల్పించారు. ప్రైవేటు పాఠశాలల్లో వేలకు వేలు ఫీజులు చెల్లించి, ఆర్థికంగా నష్టపోకుండా ఉచితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఏకరూప దుస్తులు, పుస్తకాలు, నోట్ బుక్స్, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు వివరించారు.

- జైనథ్/బోథ్/సోన్/భైంసా/దస్తురాబాద్/ఖానాపూర్ టౌన్/ఖానాపూర్ రూరల్/కుభీర్/పెంబి/భైంసాటౌన్/ఇంద్రవెల్లి/నిర్మల్ అర్బన్/కుంటాల/తాంసి(భీంపూర్)/ఇచ్చోడ(సిరికొండ)/నర్సాపూర్ (జీ)/తాంసి(తలమడుగు), జూన్ 6

భైంసా : ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు

- జైనథ్ మండలంలోని కాన్వమేడిగూడ రోడ్ మండల పరిషత్ ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్‌తో కలిసి ప్రధానోపాధ్యాయులు సత్యవాన్ చిట్టే, కొనిగెల నారాయణ బడిబాట ప్రారంభించారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సుజాత, ఉపాధ్యాయులు సంతోష్, దేవిదాస్, ప్రకాశ్, పెంటపర్తి ఊశన్న, కార్యదర్శి నైమతుల్ల, మాజీ చైర్మన్ పోలవేణి అడెల్లు, అంగన్‌వాడీ టీచర్స్ కళావతి, స్వప్న, గంగాదేవి, గ్రామస్తులు మమత, దేవరావ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.
- జైనథ్ మండలకేంద్రంలో విద్యార్థులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. మండల స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మద్ది లస్మన్న, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మనుల పీ వెంకటమ్మ రెడ్డి, గంగమ్మ, మాజీ సర్పంచ్ డీ దేవన్న, ఎంపీటీసీ కే సుదర్శన్, పీఎస్ హెచ్ఎం ఏ రాములు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- బోథ్ మండలంలోని కౌట(బీ) జడ్పీ సెకండరీ, ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో గ్రామంలో బడిబాట నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శశిధర్ రెడ్డి, ఉపాధ్యాయులు గంగయ్య, రాజేశ్వర్, గౌసు, నరేశ్, నవనీత్, పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్, బీఎల్‌వో శాంతిశ్రీ, యువకులు వెండి సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.
- సోన్ మండల కేంద్రంతో పాటు పాక్‌పట్ల, మాదాపూర్, జాఫ్రాపూర్, కడ్తాల్, గంజాల్, న్యూవెల్మల్ బొప్పారం, కూచన్‌పెల్లి, సిద్దులకుంట, వెంగ్వాపేట్, నీలాయిపేట్, చిట్యాల్, ముజ్గి, తల్వేద గ్రామాల్లో బడిబాట ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. ఉపాధ్యాయులు బోస్లే గంగాధర్, భూషణ్, శ్రీనివాస్, రావుఫ్, అజార్, మసూద్, తదితరులు ఉన్నారు.
- దస్తురాబాద్ మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల, అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపీడీవో రమేశ్, కాంప్లెక్స్ హెచ్ఎం టీ గంగాధర్, ఆయా పాఠశాలల చైర్మన్లు, సభ్యులు, పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోట వేణు, కార్యదర్శులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీఈటీ నవీన్, ఐఆర్పీ ఉదయ్, అంగన్‌వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకేపీ వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.
- ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం చేపట్టారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ప్రభుత్వం చేపట్టిన పనులను ఎంఈవో మధుసూదన్ పరిశీలించారు. కార్యక్రమంలో అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్‌లో ఎంపీవోతో కలిసి ఎంఈవో మధుసూదన్ బడిబాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇర్రి నరేందర్, ఉపాధ్యాయులు జాడి శ్రీనివాస్, మురళి, కార్యదర్శి కల్పన అంగన్‌వాడీ టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.
- కుభీర్‌తో పాటు మండలంలోని పల్సి, కస్రు, పార్డి(బీ), మాలేగాంవ్, నిగ్వ, సొనారి తదితర గ్రామాల్లో విద్యార్థులతో ర్యాలీలు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించారు. హెచ్ఎంలు, జేపీఎస్‌లు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.
- పెంబి మండల కేంద్రంలో ఉపాధ్యాయులు, అధికారులతో కలిసి ఎంపీడీవో రమాకాంత్ బడిబాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంచందర్, పంచాయతీ కార్యదర్శి అనిల్, అంగన్‌వాడీ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.
- భైంసా మండల వ్యాప్తంగా మండలస్థాయి అధికారులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంఈవో సుభాష్, ఎంపీవో మోజమ్ హుస్సేన్, నాయకులు రాంకుమార్, కారోబారి నారాయణ తదితరులు పాల్గొన్నారు.
- ఇంద్రవెల్లి మండలంలోని కెస్లాపూర్ గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాలతోపాటు గిరిజన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెస్లాపూర్ మాజీ సర్పంచ్ మెస్రం రేణుకానాగ్‌నాథ్, ఉపాధ్యాయులు పూల్‌సింగ్, పంచపూలబాయి, అంగన్‌వాడీ టీచర్ కమలాబాయి, గ్రామస్తులు మెస్రం నాగ్‌నాథ్, కొట్నాక్ బారిక్‌రావ్, మెస్రం చిత్రు తదితరులు పాల్గొన్నారు.
- నిర్మల్ పట్టణంలోని కస్బా ఉన్నత పాఠశాల, మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో బడిబాట నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కాలనీలో ర్యాలీ తీశారు. అనతంరం విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్, మంజులాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధ పద్మ, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తదితరులున్నారు.
- కుంటాల మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో డీపీవో శ్రీనివాస్, ఎంపీడీవో రహీం, ఎంఈవో వాటోలి ముత్యం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీ విశారద, పంచాయతీ కార్యదర్శి రాజ

తాంసి(తలమడుగు) : మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి

బాపు, వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

- భీంపూర్ మండలం పిప్పల్‌కోటిలో ఎంపీడీవో గోపాలకృష్ణ రెడ్డి, హెచ్ఎంలు శ్యాం సుందర్, మహేశ్వర్‌రావు, శంకర్, అంగన్‌వాడీ కార్యకర్తలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.
- సిరికొండ, ఇచ్చోడ మండలాల్లో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కేజీబీవీ ప్రత్యేకాధికారి సంధ్యారాణి, ఇచ్చోడలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్, ఉపాధ్యాయులు చంద్రకాంత్, భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.
- నర్సాపూర్(జీ) మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో తుల పుష్పలత, కార్యదర్శి వీణా రెడ్డి, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కిషన్ రావ్, ఎంపీపీఎస్ హెచ్ఎం వీర్బా పాటిల్, ఉపాధ్యాయులు, ఎమ్మార్పీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.
- తలమడుగు మండలంలోని ఖోడద్‌లో అంగన్‌వాడీ కేంద్రాలు, ఇంటింటా తిరుగుతూ పిల్లలని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంతోష్‌కుమార్, కృష్ణకుమారి, ఉపాధ్యాయులు లక్ష్మి, సుకుమార్ పెట్కులే, వాసుదేవ్, సత్యనారాయణ, సురేఖ, మమత, జ్యోతి, సరస్వతి పాల్గొన్నారు.

దస్తురాబాద్ మండల కేంద్రంలో ర్యాలీ..

పెంబి మండల కేంద్రంలో..

భైంసాటౌన్ : వానల్‌పాడ్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, గ్రామస్తులు

కుంటాల : ర్యాలీలో డీపీవో శ్రీనివాస్, అధికారులు

ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీ

ఉట్నూర్, జూన్ 6 : ఉట్నూర్ పట్టణంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో వ్యవసాయ, పోలీస్, టాస్క్‌ఫోర్స్ బృందంతో కలిసి గురువారం తనిఖీలు నిర్వహించారు. విత్తన నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులను పరిశీలించారు. అనుమతి లేని విత్తనాలను నిల్వ చేయడం, అమ్మడం చేయవద్దని డీలర్లకు సూచించారు. రైతులకు విత్తనాలు ఇచ్చేటప్పుడు తప్పకుండా స్టాక్ బోర్డులో కనిపించేలా ప్రదర్శించాలని తెలిపారు. ఇక్కడ వ్యవసాయ అధికారి రాథోడ్ గణేశ్, ఎస్ఐ మనోహర్, సిబ్బంది ఉన్నారు.

తానూర్‌లో..

తానూర్, జూన్ 6 : మండలంలోని భోసి గ్రామంలో విత్తనాలు, ఎరువుల దుకాణంలో వ్యవసాయశాఖ అధికారి గణేశ్ తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. రైతులు కొనుగోలు చేసిన సమయంలో విధిగా రసీదులు తీసుకోవాలని, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు.

సిరికొండలో..

ఇచ్చోడ(సిరికొండ), జూన్ 6 : పొన్న ఎక్స్ రోడ్డు, సిరికొండలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఏవో జాదవ్ కైలాష్ తనిఖీ చేశారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించవద్దని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ కవిత రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ఉపేందర్, ఏఎస్ఐ అశోక్, ఏఈవోలు ప్రవీన్, దీపక్ పాల్గొన్నారు.

కల్లూర్‌లో..

కుంటాల, జూన్ 6 : మండలంలోని కల్లూరులో పలు విత్తన డీలర్ల దుకాణాలను ఏవో సోమలింగారెడ్డి తనిఖీ చేశారు. సీడ్ యాక్ట్ రూల్స్‌ను విధిగా పాటించాలని సూచించారు. తనిఖీల్లో టెక్నికల్ ఏడీఏ విద్యాసాగర్, టీఎస్ సీడ్స్ మేనేజర్ అతుల్ కుమార్ జైన్, ఏవో టెక్నికల్ వినోద్ పాల్గొన్నారు.

నృసింహుడి హుండీ రూ.4.30 లక్షలు

దిలావర్‌పూర్, జూన్ 6 : మండలంలోని ప్రసిద్ధ దేవాలయమైన శ్రీ కాల్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.4,30,200 సమకూరినట్లు ఆలయ ఇన్‌చార్జి ఈవో రవికిషన్ గౌడ్ తెలిపారు. దేవాదా శాఖ అధికారులు గురువారం హుండీని లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పూజారం మహేశ్, ఆలయ పాలకమండలి సభ్యులు, ఆలయ పండితులు, భక్తులు పాల్గొన్నారు.

కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

తాంసి, జూన్ 6 : మ్యూటేషన్‌కు అతిగా డబ్బులు తీసుకుంటున్నాడని, గ్రామస్తులతో అసభ్యంగా మాట్లాడుతున్నాడని పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి గంగన్నపై తాంసీ యువకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బడిబాట ప్రారంభోత్సవానికి గురువారం మండలకేంద్రానికి వచ్చిన కలెక్టర్‌కు కార్యదర్శి తీరును వివరించారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్, విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నగరం అశోక్, నాయకులు రమాకాంత్, ఇప్ప రాము, సాయినాథ్, నిఖిల్, మణికంఠ ఉన్నారు.

మండల పరిషత్ నిధులపై అడిట్

బోథ్, జూన్ 6 : బోథ్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిధులపై ఆడిట్ నిర్వహించారు. అడిట్ విభాగం సీనియర్ ఆడిటర్లు సయ్యద్ సలాఉద్దీన్, ఎంఏ ఖలీం రికార్డులనను పరిశీలించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన ఎంబీ రికార్డులు, రిజిస్టర్లు క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యాలయ సూపరింటెండెంట్ దుర్గం రాజేశ్వర్, సీనియర్ అసిస్టెంట్ ప్రభు లింగం, జునియర్ అసిస్టెంట్ ప్రమీల, టైపిస్ట్ శశికాంత్ పాల్గొన్నారు.

జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలు

ఖానాపూర్ : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దస్తురాబాద్ : కేక్‌ను తినిపించుకుంటున్న నాయకులు

ఉట్నూర్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఇంద్రవెల్లి : కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్, జాన్సన్‌నాయక్ యువసేన నాయకులు

ఖానాపూర్, జూన్ 6 : బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద పలు మండలాల నుంచి తరలివచ్చిన నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు పట్టణ శివారులోని శ్రీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జాన్సన్ నాయక్‌కు ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఖలీల్, నాయకులు రాజగంగన్న, గౌరి కర్ రాజు, పెద్ది మల్లేశ్, ప్రదీప్, గజేందర్, నరేశ్, అజయ్, లింగన్న, శ్రీను, ధర్మరాజు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, జూన్ 6 : దస్తురాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బీఆర్ఎస్ నాయకులు పండ్లను పంపిణీ చేశారు. అంతకుముందు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి అర్గుల రాజనర్సయ్య, నాయకులు దుర్గం శంకర్, ఒడిసే మాణిక్ రావు, దాసరి సుధాకర్, బొమ్మెన గోపి, ఎండపెల్లి గంగన్న, మర్రిపెల్లి విజయ్ కుమార్, రామకృష్ణ, కిషోర్, నాగరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌లో..

ఉట్నూర్, జూన్ 6 : ఉట్నూర్ పట్టణంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలలో కేక్‌కట్ చేశారు. జాన్సన్ నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కటం రమేశ్, సడిగే రాజ్‌కుమార్, దుట మహేందర్, సోనే రావు, ముజీబ్, గిరి, సాజీద్, పాండురంగ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లిలో..

ఇంద్రవెల్లి, జూన్ 6 : బీఆర్ఎస్ నాయకులు, భూక్యా జాన్సన్ నాయక్ యువసేన నాయకుల ఆధ్వర్యంలో పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్ డోంగ్రే నివాసం వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకట్‌రావ్, అమ్జద్, జిలానీబేగ్, శివాజీ, శ్రీనివాస్, భీంరావ్, జాదవ్ లఖన్‌సింగ్, ధరణి ధన్‌రాజ్ భారత్, సుమేద్, అదిల్, భూక్యా జాన్సన్‌నాయక్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్ రూరల్, జూన్ 6 : ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఉపాధి కూలీల నడుమ కేక్ కట్ చేశారు. అన్నదానం నిర్వహించి, పలు ఆలయాల్లో పూజలు చేశారు. సత్తనపల్లి, గోసంపల్లె, రాజురా, సూర్జాపూర్, బాదనకుర్తి గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు.

గడువులోగా పూర్తి చేయాలి

దుస్తులను పరిశీలిస్తున్న డీఆర్డీవో సాయన్న

జైనథ్(బేల), జూన్ 6 : మహిళా సంఘాల ఆధ్వర్యంలో కుడుతున్న స్కూల్ డ్రెస్సులను గడువులోగా పూర్తిచేయాలని డీఆర్డీవో సాయన్న అన్నారు. బేల మండల కేంద్రంలో గురువారం కుట్టు మిషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది బడిపిల్లల ఏకరూపు దుస్తులను కుట్టేందుకు మహిళా సంఘాలకే అప్పజెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజారెడ్డి, సీసీ శరత్ రెడ్డి పాల్గొన్నారు.

బాధ్యతగా పని చేయాలి

మాట్లాడుతున్న ఎఫ్ఆర్వో గణేశ్

ఇచ్చోడ, జూన్ 6 : అటవీ శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని సిరిచెల్మ టైగర్ జోన్ ఎఫ్ఆర్వో గణేశ్ సూచించారు. మండలకేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో గురువారం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు కలప, ఇసుక అక్రమ రవాణాను నిర్మూలించాలన్నారు. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారం రోజులు సిబ్బందితో సిరిచెల్మ టైగర్ జోన్‌లో ప్రత్యేక విధులు నిర్వహిస్తారన్నారు. అనంతరం సిరిచెల్మ టైగర్ జోన్‌కు సిబ్బందితో కలిసి వెళ్లారు. ఈ సమావేశంలో సిరిచెల్మ టైగర్ జోన్ డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గీరయ్య, బీట్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చెక్కు అందజేత

ఎదులాపురం, జూన్ 6 : ప్రతి ఒక్కరూ తపాలా బీమా చేసుకోవాలని, భవిష్యత్‌లో ఎంతో పనికొస్తుందని జిల్లా కేంద్రంలోని పోస్టు మాస్టర్ ఉత్తమ్ కుమార్ అన్నారు. కరంజీ(టీ) గ్రామానికి చెందిన మార్ల మహేందర్ మూడు నెలలు గ్రామీణ తపాలా జీవిత బీమా కట్టాడు. గతేడాది ఆయన మృతిచెందగా, రూ.3,14,400 బీమా మంజూరైంది. కాగా, గురువారం జిల్లా కేంద్రంలోని ప్రధాన తపాల కార్యాలయంలో మహేందర్ భార్య మార్ల అనితకు సంబంధిత చెక్కును అందజేశారు. తపాలా బీమా సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ మేనేజర్ మోతీరాం, సిబ్బంది నవనీత్ రెడ్డి, కులకర్ణి తదితరులున్నారు.

అమ్మవారి ఒడి బియ్యం లెక్కింపు

బాసర, జూన్ 6 : బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో భక్తులు సమర్పించిన ఒడి బియ్యం గురువారం లెక్కించారు. ఎండు కుడకలు 319 కేజీలు, ఖర్జూరా 39 కిలోలు, బరడి పోకలు 23 కిలోలు, బాదం 14 కిలోలు, పసుపు కొమ్ములు 65 కిలోలు, ఒడి బియ్యం 55 క్వింటాళ్లు సమకూరినట్లు ఏవో విజయరామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్‌కు సన్మానం

ఆర్మీ జవాన్ విజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న గ్రామపెద్దలు

నార్నూర్, జూన్ 6 : గాదిగూడ మండలంలోని మారుమూల లోకారి(బీ) గ్రామానికి చెందిన మోతీరాం-నిర్మలా బాయి దంపతుల కొడుకు విజయ్‌కుమార్.. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో శిక్షణ పూర్తిచేసి, గురువారం స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. కాగా, గ్రామంలో ఆయనకు మాజీ సర్పంచ్ మెస్రం జారుబాయి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి దుర్గం రాహుల్, మెస్రం రూప్‌దేవ్‌పటేల్, గోవిందర్‌రావు, పాండురంగ్ తదితరులున్నారు.

విద్యార్థుల కోసం బస్ షెల్టర్

బోథ్, జూన్ 6 : బోథ్‌కు చెందిన మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం బస్‌షెల్టర్ ప్రారంభించారు. సొసైటీ అధ్యక్షుడు మాసం అనిల్ కుమార్.. తన అన్నయ్య కిరణ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో దుర్గ కమిటీ అధ్యక్షుడు పాలిక్ రమేశ్, విద్యార్థి అధ్యక్షులు పుండ్రు రాకేశ్ రెడ్డి, మెరుగు సాయి, బీజేపీ యువ నాయకులు వోటకరి సాయి రోహిత్, చాట్ల రాము, మాసం అరవింద్, వినీల్ ఇప్ప, ముత్యం, సన్నీ, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

సిమెంట్ బెంచీల ఏర్పాటు

బోథ్, జూన్ 6 : బోథ్‌లోని 1992-93 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆలంబన వెల్ఫేర్ సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం రాఘవేంద్ర జిన్నింగ్ ఫ్యాక్టరీ సమీపంలో, గురుకుల పాఠశాల వద్ద కూర్చునేందుకు సిమెంట్ బెంచీలు ఏర్పాటుచేశారు. వివిధ పనుల నిమిత్తం, దూర ప్రాంతాల నుంచి ఎందరో ఈ ప్రాంతాలకు వస్తారని, వారి కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆదివాసీ గూడేల్లో కప్పతల్లి ఆట

తాంసి, జూన్ 6 : మండలంలోని అంబుగాం, ఆదివాసీ గూడేల్లో గురువారం కప్పతల్లి బావేత అమావాస్య సందర్భంగా గురువారం అవుష్ పండుగ జరుపుకున్నారు. వర్షాలు కురవాలని, పాడి పంటలు బాగుండాలని గ్రామ దేవతల ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ పటేల్ ఇంటి నుంచి ఇంటింటా తిరుగుతూ కప్పతల్లి ఆట ఆడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆత్రం తూర్పుబాయి యశ్వంత్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బోథ్, జూన్ 6 : సోనాల పరిధి పార్డి(కే)లో బావేయి పండుగ ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంట్లో కప్పకు నీళ్లు పోసి పూజలు చేశారు. అనంతరం కప్పను వాగులో విడిచిపెట్టారు. ఆ కప్ప ఎటు వైపు వెళ్తే ఆ దిశ నుంచి వర్షాలు కురుస్తాయని ఆదివాసీ పెద్దల నమ్మకం. దేవరి ఆడె జైతు, అమృత్‌రావు పటేల్, మహాజన్ మదన్, మోతీరాం, సోము, విఠల్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, జూన్ 6 : మండలంలోని పోల్లుగూడలో కప్పతల్లి ఆడారు. చిన్నారులు ఇంటింటికీ వెళ్లగా మహిళలు కప్పతల్లిపై నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

జీలుగ విత్తనాల పంపిణీ

సోన్, జూన్ 6 : నిర్మల్ మండలం వెంగ్వాపేట్‌లోని మండల వ్యవసాయశాఖాధికారి వసంత్‌రావు గురువారం రైతులకు జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. రైతులు తప్పని సరిగా విత్తనాలు చల్లుకొని, పచ్చరొట్టతో అధిక దిగుబడులు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో తాటికొండ హర్షిత, రైతులు పాల్గొన్నారు.

క్షయ నివారణకు వ్యాక్సిన్ తప్పనిసరి

నార్నూర్, జూన్ 6 : క్షయ నివారణ కోసం బీసీజీ వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యాధికారి రాంబాబు అన్నారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బీసీజీ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించారు. క్షయ సోకినవారు సరైన వైద్యం తీసుకుంటే నయం అవుతుందనే విషయాన్ని, క్షయ సోకడానికి గల క